నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
# వికారాబాద్
బుధవారం 1 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 1, 2023
VIKARABAD
పేజీలు : 12
PAGES



## బీఆర్‌ఎస్‌లో చేరికల జోరు

కొడంగల్, అక్టోబర్ 31 : కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు ఊపందుకుంటున్నాయి. కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు గులాబీ గూటికి చేరుతున్నారు. చేరికలతో గులాబీ పార్టీ బలం పుంజుకుంటున్నది. మంగళవారం గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో మండలంలోని చిట్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీలో చేరారు.

- పల్లె ప్రకృతి వనాలతో పచ్చగా మారిన గ్రామాలు
- గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణం
- వాకింగ్ ట్రాక్‌ల ఏర్పాటుతో సేదతీరుతున్న పల్లెజనం
- గ్రామాల మధ్యలో చిట్టడవుల్లా తయారైన పల్లె ప్రకృతి వనాలు
- జిల్లాలోని 566 గ్రామ పంచాయతీల్లో పల్లెప్రకృతివనాల ఏర్పాటు
- ఒక్కో పల్లె ప్రకృతి వనానికి రూ.9-10 లక్షలు ఖర్చు చేసిన రాష్ట్ర సర్కార్

# పల్లెలు పచ్చగా..



ఉమ్మడి రాష్ట్రంలో పల్లెలు మోడుబారినట్లుగా కనిపించేవి. సరైన రోడ్లు లేక, వాటి వెంట చెట్లు లేక కళ ఉండేది కాదు. రాష్ట్రం సిద్ధించాక సీఎం కేసీఆర్ చెట్లతోనే మనిషి మనుగడ సాధ్యమని భావించి హరిత యజ్ఞానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం ఏటేటా ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు ప్రతి పల్లెలో పల్లె ప్రకృతి వనాలను నిర్మించింది. జిల్లాలోని 566 గ్రామ పంచాయతీల్లోనూ ఒక్కో పల్లె ప్రకృతి వనానికి రూ.9-10 లక్షలు ఖర్చు చేసింది. రెండేండ్ల కింద ఏర్పాటు చేసిన పల్లెప్రకృతివనాలు ప్రస్తుతం చిట్టడవుల్లా దర్శనమిస్తున్నాయి. ఒకప్పుడు నగరాలు, పట్టణాలకే పరిమితమైన పార్కులు ప్రస్తుతం గ్రామాల్లోనూ ఏర్పాటయ్యాయి. పల్లెప్రకృతివనాల్లో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్‌లతో ప్రజలంతా వాకింగ్ చేస్తూ స్వచ్ఛమైన వాతావరణంలో నిత్యం సేదతీరుతుండడం గమనార్హం. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని సీఎం కేసీఆర్ ఇలాంటి మహత్తర కార్యక్రమాలను చేపట్టడంపై జిల్లావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– వికారాబాద్, అక్టోబర్ 31
(నమస్తే తెలంగాణ)

సెంటర్ స్ప్రెడ్‌లో..

సీసీ కెమెరాల పనితీరుపై దృష్టి సారించండి
స్ట్రాంగ్ రూమ్ వద్ద మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలి
అనంతగిరి హరిత రిసార్ట్‌లో వసతులు కల్పించాలి
ఎస్పీ ఎన్.కోటిరెడ్డితో కలిసి కొత్లాపూర్ వద్ద అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టు, అనంతగిరి హరిత రిసార్ట్‌ను పరిశీలించిన కలెక్టర్ నారాయణరెడ్డి
6

# నిఘా.. మరింత పటిష్టం



కొత్లాపూర్ అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టును ఎస్పీ కోటిరెడ్డితో కలిసి పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

# జనంతో మమేకమై..

గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థులు

- అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రచారాస్త్రాలుగా ముందుకు..
- కారుగుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని అభ్యర్థన
- ప్రతి పల్లె, వీధిలో గులాబీ దళం ప్రచారం
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు సబ్బండ వర్ణాల సంపూర్ణ మద్దతు
- సమావేశాలు, ఆశీర్వాదసభలతో బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం

బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. గెలుపే లక్ష్యంగా ప్రతి పల్లె, ప్రతి వీధికి వెళ్లి జనంతో మమేకమవుతూ ఆప్యాయంగా పలుకరిస్తూ ప్రజల ఆశీర్వాదం తీసుకుంటున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రచారాస్త్రాలుగా జనం వద్దకు వెళ్లి కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దని, బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, మరోసారి గెలిపించాలని కోరుతున్నారు. ప్రచారంలో భాగంగా మంగళవారం ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తొమ్మిదేండ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అమలు తీరును తెలుపడంతో సబ్బండ వర్ణాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. ఎమ్మెల్యేలు సమావేశాలు, ఆశీర్వాదసభల్లో పాల్గొంటుండడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొంటున్నది.

– న్యూస్ నెట్‌వర్క్
నమస్తే తెలంగాణ



పరిగి మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డులో అవ్వతో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ఆత్మీయ సంభాషణ



ప్రజా ఆశీర్వాదయాత్రలో భాగంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి హారతి పడుతున్న యువతులు